క్లుప్తంగా

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



సిరికొండ: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అసిస్టెంట్ రెవెన్యు ఇన్‌స్పెక్టర్ నాగన్నకు వినతిపత్రం అందజేశారు. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించడం లేదని, వాటిని చెల్లించి విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు జీవన భృతిని చెల్లించాలన్నారు. మండలాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, బాబురావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘ భవనానికి భూమిపూజ



ధర్పల్లి: మండలంలోని వాడీ గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన భవన నిర్మాణానికి శనివారం ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. సర్పంచ్ బాగవ్వ, గంగారెడ్డి ,ప్రభు ,ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



జక్రాన్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కును శనివారం మాజీ సర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.


ఇందల్వాయి: మండలంలోని పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎంపీపీ రమేష్ నాయక్ మండలకేంద్రంలో అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



సిరికొండ: మండలకేంద్రంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవాన్ని మండల ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఫొటోల ప్రాముఖ్యతను వారు వివరించారు. యూనియన్ మండలాధ్యక్షుడు బాపురావు, ఉపాధ్యక్షులు ఆనంద్, రంజిత్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజు, రత్నాకర్, తిరుపతి, రణధీర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన పల్లపు కృష్ణ, సుద్దపల్లి తెడ్డు సాయన్న గతంలో మరణించారు. దీంతో గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ 2006-07 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు శనివారం బాధిత కుటుంబాలకు సుమారు రూ.32వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ముదిరాజ్‌ల సమస్యలపై వినతి



నిజామాబాద్‌నాగారం: కోటగిరి మండలం రాంపూర్ గ్రామం ముదిరాజ్ మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయంపై జిల్లా మత్స్యశాఖ అధికారి(ఏడీ)కి శనివారం ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ వినతి పత్రం సమర్పించారు. వారి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. సంఘ ప్రతినిధులు పిట్టల భూమయ్య, నీరడి సాయిలు, పెద్ద సాయిలు, సుభాష్, పవన్, హనుమాండ్లు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో నాణ్యతేది?

- కంకర డస్ట్‌తో బీటీ నిర్మాణం
- నాణ్యత పాటించని కాంట్రాక్టర్లు



నాణ్యతలోపంతో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణం



దుబ్బ ప్రాంతంలో డంప్ చేసిన డస్ట్, కంకర

నిజామాబాద్‌నాగారం: నగరంలోని దుబ్బ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చేపడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మాణంలో కంకరతో పాటు డస్ట్ వేశారు. సిమెంట్ కన్నా డస్ట్, ఇసుక ఎక్కువ కలిపారు. పైపైన మాత్రం సీసీ రోడ్డు వేసినట్లు అందంగా ముస్తాబు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా పనులు చేపడుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఏ సీసీ అయినా, బీటీ రోడ్డు అయినా కచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే. అలా అయితేనే రోడ్డు పదికాలాల పాటు ఉంటుంది. సీసీ రోడ్డు నిర్మాణంలో కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్లు వేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. కనీస నిబంధనలు పాటించకుంటే రోడ్లు మూన్నాళ్ల ముచ్చటగా మారుతాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, రోడ్లను నాణ్యతగా నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

వసతిగృహాల్లో సౌకర్యాలు కల్పించాలి



ధర్నా నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

సుభాష్‌నగర్: జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, సౌకర్యాలు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్, ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నాయకులు ఎస్‌కే అషూర్, అనిల్, నిఖిల్, మహిపాల్, నవీన్, నాగేష్, సలీం, నితిన్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం





కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు.. మంచిప్ప గ్రామంలో.. రుణమాఫీ లబ్ధిదారుల ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాంధీచౌక్‌లో శనివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అధ్యక్ష, కార్యదర్శులు సత్య ప్రకాష్, శ్రీనివాసచారి మాట్లాడుతూ.. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ బీసీ బంధు కింద రూ.1లక్ష ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. సంఘ సభ్యులు విశ్వరాజు లక్ష్మణాచారి, సదానందం పాల్గొన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప గ్రామంలో రుణమాఫీ పొందిన రైతులు శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. రైతులు నాయుడు సాయిరాం, వెంకటి, గంగారాం, సాయిరెడ్డి, రవి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, మైసయ్య, గ్రామస్తులు ఉన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ధన్‌పాల్



కిషన్‌రెడ్డికి నమస్కరిస్తున్న సూర్యనారాయణ



ముని రాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: హైదరాబాద్‌లో జరిగిన ఎమ్మెల్యేల ప్రవాస్ యోజన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. అలాగే అర్బన్ నియోజకవర్గంలో నిర్వహించే కార్యకర్తలు, నాయకుల సమావేశానికి హాజరుకానున్న బెంగుళూరు నార్త్ దాసరిల్లి శాసనసభ్యుడు ఎస్ మునిరాజుకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ధన్‌పాల్ సూర్యనారాయణ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయనను సన్మానించారు. ఆయన 8 రోజులు నియోజకవర్గంలో పర్యటించి, పార్టీ పరిస్థితిపై ఆరా తీయనున్నారు.

కలుపుమొక్కల నివారణపై అవగాహన





చందూర్‌లో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు.. సాలంపాడ్ క్యాంప్‌లో..

రుద్రూర్: చందూర్‌లో శనివారం కృషి విజ్ఞాన కేంద్రం, జగిత్యాల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వయ్యారిభామ కలుపు మొక్క నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కలుపు మొక్క వల్ల కలిగే నష్టాలు, నివారణ చర్యలు గురించి విద్యార్థులు వివరించారు. కలుపు మొక్కతో కంపోస్టు తయారు చేసే విధానం తెలియజేశారు. సర్పంచ్ కర్లం సాయరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్, ఉపసర్పంచ్ శేఖర్, రైతుసమితి కోఆర్డినేటర్ కుమ్మరి బాబు పాల్గొన్నారు.

బోధన్: సాలూర మండలం లోని సాలంపాడ్ క్యాంప్‌లో వయ్యారి భామ కలుపు మొక్క నివారణపై రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం, జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలుపు మొక్క వల్ల కలిగే నష్టాలను వివరించారు. సొసైటీ చైర్మన్ బ్రాహ్మరెడ్డి, రైతులు వెంకటేశ్వర్‌రెడ్డి, సుందర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల వైన్స్‌కు పెరిగిన క్రేజ్

- గతంలో కంటే 31 దరఖాస్తులు ఎక్కువ
- జిల్లాలో మూడో స్థానం

మోర్తాడ్ : ఏర్గట్ల మండల కేంద్రంలోని వైన్స్‌కు క్రేజ్ పెరిగింది. ఈ వైన్స్ లైసెన్స్‌ను దక్కించుకోవడానికి మద్యం వ్యాపారులు పోటీపడ్డారు. గతంలో 73 దరఖాస్తులు ఎక్సైజ్ శాఖకు అందగా ఈ సారి 31 పెరిగి 104 దరఖాస్తులు అందాయి. ఏర్గట్ల వైన్స్‌కు వచ్చిన దరఖాస్తులతో ప్రభుత్వానికి రూ.2.08 కోట్ల ఆదాయం సమకూరింది. ముబారక్‌నగర్, మోపాల్ మద్యం దుకాణాలకు దరఖాస్తుల్లో మొదటి, రెండో స్థానాల్లో నిలిచాయి. ఏర్గట్ల మండలంలో ఎనిమిది గ్రామాలు ఉన్నాయి. అలాగే నిర్మల్, జగిత్యాల్ జిల్లాలకు సంబంధించిన గ్రామాల ప్రజలు ఈ ప్రాంతం నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో మద్యం అమ్మకాలు జోరుగానే సాగుతాయి. అందువల్లే ఏర్గట్ల వైన్స్‌ను దక్కించుకోవడానికి వ్యాపారులు పోటీపడుతుంటారు.

ఒకరి అదృశ్యం

నవీపేట: నవీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొల్దా గ్రామానికి చెందిన మెట్‌పల్లి మల్కన్న (46) అదృశ్యమైనట్లు ఎస్సై యాదగిరిగౌడ్ శనివారం తెలిపారు. పొల్దా శివారులోని వాగులో చేపలు పట్టేందుకు వెళ్లిన ఆయన ఇంటికి తిరిగిరాలేదన్నారు. కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నియామకం

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలుగా బొబ్బిలి రామకృష్ణ, మహమ్మద్ మజీఖాన్ నియమితులయ్యారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వచ్చేలా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శనివారం ధ్రువీకరించారు.

ప్రమాణ స్వీకారోత్సవం

ఖలీల్‌వాడి: నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ అధ్యక్షులుగా దేగాం యాదగౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ముఖ్యఅతిథిగా రాష్ట్ర పార్టీ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, పార్లమెంట్ కమిటీ, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, అనుబంధ సంఘ అధ్యక్షులతో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు హబీబ్, తెలుగు యువత నాయకులు అన్వర్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు వెంకటేశ్వరరావు, రెంజర్ల సురేష్, బ్రహ్మానందచారి, తదితరులు పాల్గొన్నారు .

కొనసాగుతున్న బీఈడీ, పీజీ పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో కొనసాగుతున్న బీఈడీ, పీజీ సెమిస్టర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగినట్లు కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం.అరుణ తెలిపారు. ఉదయం జరిగిన బీఈడీ 3వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు 59 మంది విద్యార్థులకు గాను 46 మంది హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన 2వ సెమిస్టర్ బ్యాక్‌లాక్ పరీక్షకు 56 మంది హాజరయ్యారన్నారు. అలాగే ఉదయం జరిగిన పీజీ 4వ సెమిస్టర్ రెగ్యులర్/బ్యాక్‌లాగ్ పరీక్షకు 1,729 మంది విద్యార్థులకు గాను 1605 మంది హాజరయ్యారన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



సిరికొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోగల పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రవిందర్‌రావు శనివారం పరిశీలించారు. మండలానికి కొత్తగా రావడంతో సార్వత్రిక ఎన్నికల కోసం కేంద్రాల్లో తగిన సౌకర్యాలు ఉన్నాయా లేదా అని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంగరాజం ఉన్నారు.

అనాథలకు అన్నదానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం ప్రపంచ మానవతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాథలకు, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో ని బుగ్గ వాగుపై వంతెన నిర్మాణానికి పంచాయతీరాజ్ నిధులు రూ.కోటి 60 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్ తేలు విజయ్ శనివారం తెలిపారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గో వర్ధన్‌కు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బీసీ బాలికల హా స్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీ సర్ నర్సయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్, నిఖాల్ మాట్లాడుతూ.. వార్డెన్ సమయపాలన పాటించకపోవడంతోపాటు, విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా ఇష్టానుసారంగా వ్యహరిస్తున్నారన్నారు. వెంటనే వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నవీన్, నితిన్, అరవింద్, మహిపాల్ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



డిచ్‌పల్లిలో 5కే రన్‌లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

డిచ్‌పల్లి: ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, తహసీల్దార్ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఓటింగ్ ప్రాముఖ్యతను వివరిస్తూ 5కే రన్ నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులు, వివిధ వర్గాల వారు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల కోసం ఎన్నికల సంఘం కలిప్తున్న అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. డిప్యూటి తహసీల్దార్‌లు శ్రీకాంత్, మునీర్, ఆర్ఐలు సంతోష్, గంగరాజం, ఏఆర్ఐ ప్రభు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

21న ఆవుపాల పంపిణీ



సుభాష్‌నగర్: నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకుని ఈనెల 21న జిల్లావ్యాప్తంగా 150 కేంద్రాల్లో ఉచితంగా ఆవుపాలు పంపిణీ చేపడుతున్నట్లు ఇందూరు గోసేవా సమితి అధ్యక్షుడు వీరమల్లి రమేష్ తెలిపారు. నగరంలోని గోసేవా సమితి కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంతోపాటు మరికొన్ని గ్రామాల్లో 150 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. ఉదయం 6.30 గంటల నుంచి ఆవుపాల పంపిణీ ప్రారంభిస్తామన్నారు. సభ్యులు లక్ష్మీకాంతం, యాదగిరి, రవీందర్, రజనీకాంత్, శ్రీనివాస్, పశుపతి పాల్గొన్నారు.

గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో



సుభాష్‌నగర్: నగరంలోని గోకుల్ గోసేవా సమితి ఇందూర్ ఆధ్వర్యంలో నాగుల పంచమి సందర్భంగా ఈనెల 21న ఆవుపాల పంపిణీ చేపడుతున్నట్లు అధ్యక్షుడు తొడుపునూరి రామ్మోహన్ తెలిపారు. ఈమేరకు గోశాలలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో 50 కేంద్రాల్లో 21న ఉదయం 6.30 గంటల నుంచి ఆవుపాలు పంపిణీ చేస్తామన్నారు. ప్రధానకార్యదర్శి అల్లాడి రాజు, కోశాధికారి బాలశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంలు

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భాగ్యమ్మ డిమాండ్ చేశారు. నగరంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఎన్‌ఎంలు చేపట్టిన సమ్మె శనివారం నాలుగో రోజు కొనసాగింది. వర్షంలోనూ వారు సమ్మె నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరోగ్య కార్యకర్తలు ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. నాయకులు చక్రపాణి, సంధ్యారాణి, సవిత, కళావతి, రాణి, సరస్వతి, సావిత్రి, శశికళ, వనజ, మంజుల, సమత పాల్గొన్నారు .

21న కలెక్టరేట్ ముట్టడి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఈనెల 21న కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ పేర్కొన్నారు. నగరంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు తరలివచ్చి, విజయవంతం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్, నాయకురాలు దీపిక, నాయకులు శివ, సంతోష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,700	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	56,347	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	40	60
బెండకాయ	23	35	పచ్చిమిర్చి	45	60
జీరకాయ	35	60	దోసకాయ	20	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
జిర్నినుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	25	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	35	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జైలర్(తెలుగు)- 1.10.4.20.7.30. 10.40
స్క్రీన్-2	గదర్-2(హిందీ)-10.20.7.30 భోళాశంకర్(తెలుగు)-1.30.4.20 10.30
స్క్రీన్-3	గదర్-2(హిందీ) -1.10.4.20.10.30 భోళాశంకర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డీడీ రిటర్న్స్(తెలుగు)-10.00 రఘువరన్-బిటెక్(తెలుగు)-12.45 జైలర్(తెలుగు)-3.35 డీడీ రిటర్న్స్(తెలుగు)-7.35 గదర్-2(హిందీ) -9.45
స్క్రీన్-2	గదర్-2(హిందీ)-12.00 జైలర్(తెలుగు)- 3.35.6.35.10.00
స్క్రీన్-3	జైలర్(తెలుగు)- 10.00 ఫిజ్జా 3 ది మమ్మీ(తెలుగు)-1.25 బ్లూ బెటల్(ఇంగ్లీష్)-4.25.10.30 యోగి(తెలుగు)-7.15
స్క్రీన్-4	బ్లూ బెటల్(తెలుగు)-10.10 ప్రేమ్‌కుమార్(తెలుగు)-1.00 భోళా శంకర్(తెలుగు) -4.10 మిస్టర్ ప్రెగ్నెంట్(తెలుగు)-7.30 ఓఎంజీ-2(హిందీ)-10.30
దేవి	రఘువరన్-బిటెక్(తెలుగు)- 8.00.2.15 యోగి(తెలుగు)- 6.00. 9.15
నటరాజ్	గదర్-2(హిందీ)
లలితామహల్	భోళా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)